RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శనివారం, సెప్టెంబర్ 21, 2024 quicktodaynews.com



# ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుచేసుకోవాలి

**గుండాల, సెప్టెంబర్ 20 క్విక్ టుడే**

గుండాలమండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధించడానికి తెలుగు ఇంగ్లీష్ కామర్స్ విభాగాల్లో ఖాళీగా ఉన్న స్థానంలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ గోరంట్ల రాము తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు బోధించడానికి బీఈడీ టెట్ అర్హతలు కలిగి ఉండాలని ఇంగ్లీష్ బోధించడానికి బీ ఈడీ టెట్ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కామర్స్ బోధించడానికి ఎంకం బిఈడి అర్హత కలిగి ఉండాలని దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు పాఠశాలలో 9 10 తరగతితో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యను బోధించాలని అన్నారు



# భగవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**మిర్యాలగూడ, సెప్టెంబర్ - 20 (క్విక్ టుడే న్యూస్)**

గత నెల మిర్యాలగూడ పట్టణం ఇందిరమ్మ కాలనీ 6వ, వార్డులో పెట్రోల్ పోసుకొని అనివార్య కారణాలవల్ల చనిపోయినటువంటి తేజావత్ భగవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం కింద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి తన సొంత డబ్బులు 2లక్షల రూపాయలను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, 35వార్డు కౌన్సిలర్ కొమ్ము శీనన్న చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబానికి నగదు రూపంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.



# లెక్కతేలని మత్తడి పేల్చిన వ్యవహారం

## నలుగురు నిందితుల అరెస్టు

**చెన్నూర్, సెప్టెంబర్ 20.(క్విక్ టుడే న్యూస్)**

చెన్నూరులోని శనిగకుంట మత్తడిని బాంబులు అమర్చి పేల్చివేసిన ఘటన గత నాలుగు రోజులుగా దుమారం లేపుతుండగా, శుక్రవారం రోజున పోలీసులు మత్తడి కేసును సుఖాంతం చేశారు. మత్తడి పేల్చివేత ఘటనలో చెన్నూరు మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ భర్త పెండ్యాల లక్ష్మినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు భీం మధూకర్, రాసమల్ల శ్రీనివాస్ తో పాటు మంచిర్యాల పట్టణానికి చెందిన గోగుల దానయ్యలను నిందితులుగా గుర్తించి, చెన్నూరు విలేఖరుల. మంచిర్యాల డీసీపీ ఎగ్గిడి భాస్కర్ ఆధ్వర్యంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు సిఐ రవీందర్ తో కలిసి చెన్నూరు పోలీస్ స్టేషన్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. వర్షాకాల నేపథ్యంలో జనావాస ప్రాంతాల్లోకి చెరువు నీరు చేరుతుందనే నెపంతో మత్తడిని డిటోనేటర్లు పెట్టి పేల్చేశారని, వారి నుండి పేల్చివేతకు వినియోగించిన ఓ ట్రాక్టరు, నాలుగు డిటోనేటర్లు, ద్విచక్ర వాహనంతో పాటు రెండు సెల్ ఫోన్లు, వైర్లు జప్తు చేశామని, మత్తడి పేల్చివేత ఘటనలో రియల్ దందానే కారణం అంటూ స్థానికంగా తీవ్ర చర్చనీయం అవుతున్న నేపథ్యంలో చెరువు ఆవరణలో స్థలం కలిగి ఉన్న గొడిసెల బాపురెడ్డి, రాంలాల్ గిల్డాతో పాటు మరి కొందరి హస్తం ఉందనే కోణంలో సైతం విచారణ చేపట్టి, విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని డీసీపీ తెలపగా, స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. మత్తడి పేల్చివేతలో మూల కారకులు తప్పించుకున్నారని, నిందితులకు నిషేధంలో ఉన్న పేలుడు సామాగ్రి ఎక్కడి నుండి లభించిందనే విషయాన్ని కనిపెట్టలేకపోయారని, అధిక వర్షాల నేపథ్యంలో కూడా చెరువు సమీప ఇళ్లలోకి నీరు చేరిన దాఖలాలు ఎన్నడూ లేనప్పటికీ పోలీసులు పూర్తి విచారణ చేపట్టకుండానే కేసును నీరుగార్చారని, మత్తడి పేల్చివేతకు మూడు రోజుల ముందే నిందితులు కొంత మత్తడిని ధ్వంసం చేయగా, ఇరిగేషన్ అధికారులు పిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకొని కారణంగానే నిందితులు అంతటి దారుణానికి ఒడిగట్టారని ఇప్పటికైనా మత్తడి పేల్చివేత ఘటనలో పూర్తి విచారణ చేపట్టి, మత్తడి పేల్చివేత ఘటనలో నిజమైన మూల కారకులకు శిక్ష పడేలా చూడాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.








# మంచి పాలన వైపు అడుగులు

## విపత్తులను ఎదుర్కొంటూ చంద్రబాబు ప్రజలకు మంచి చేస్తున్నారు

## వంద రోజుల్లోనే ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం సెప్టెంబర్ 20 క్విక్ టుడే న్యూస్**

ఐదేళ్ల పాటు అరాచక పాలన చూసిన ప్రజలు.. వంద రోజులుగా మంచి పాలన చూస్తున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా.. ఆమె రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. అధికారులు, పార్టీ నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్తూ వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను వివరించారు. అలాగే గ్రామాల్లో ప్రజలు కొన్ని సమస్యల్ని కూడా ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వాటిన్నింటినీ అధికారులకు చెప్పి పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని ముత్తవకుంట్ల, బాలేపాళ్యం, కనగానపల్లి, తగరకుంట, తూముచర్ల, వేపకుంట, మద్దలచెరువు గ్రామాల్లో ఆమె పర్యటిస్తూ.. 3కోట్ల 60లక్షలతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కనగానపల్లి మండలకేంద్రానికి చెందిన రైతు సురేష్ వ్యవసాయపొలంలో ఉపాధి హామీ పథకం అనుసంధానం ద్వారా పండ్ల మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించే కార్యక్రమంలో పాల్గొన్నారు. మామిడి మొక్కలను అధికారులు, నాయకులతో కలసి నాటారు. అలాగే పలు గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలో ఏం చేశారంటే.. చెప్పుకునేందుకు ఏమీ లేవన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో సిసి రోడ్ల నిర్మాణం కోసమే 26కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశామని.. ఇవి పూర్తైన వెంటనే ఇంకా చేయాల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయన్నారు. వైసీపీ అరాచకాలతో కష్టకాలంలో ఉన్న సమయంలో నా వెంట ఎంతో మంది నడిచారని.. వారికి మంచి చేయడమే తన ముందున్న కర్తవ్యమన్నారు. మరోవైపు ఎన్నికల ముందు మేము ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తున్నామని సునీత అన్నారు. పింఛన్ల పెంపు, అన్నా క్యాంటిన్లు, మెగా డిఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఉచిత ఇసుక, ధాన్యం బకాయిలు చెల్లింపులు, విజయవాడ వరదల్ని ఎదుర్కొని బాధితులకు అండగా నిలబడటం, కేంద్రం నుంచి నిధులు సాధించడం, పంచాయతీలకు నిధులు, నీరు చెట్టు బిల్లులు మంజూరు లాంటి ఎన్నో కార్యక్రమాల్ని 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశామన్నారు. ఈ మంచి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు కావాలని పరిటాల సునీత అన్నారు...రంగంపేట తూముచర్ల తగరకుంట రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తాంగత టీడీపీ ప్రభుత్వం హయాంలో 5కోట్ల ఈ.ఏ.పి నిధులతో మంజూరైన రంగంపేట, సి.ఎన్.కోట, తూముచర్ల, తగరకుంట రోడ్డు నిర్మాణం పనులను పూర్తి చేస్తామని, ప్రస్తుతం 20లక్షలతో కల్వర్ట్ నిర్మాణానికి కలెక్టర్ నిధులు మంజూరు చేశారని, రైతులు వ్యవసాయపొలాలకు వెళ్ళడానికి హంద్రీ నీవా కాలువ పై రహదారి సౌకర్యం కల్పిస్తామని ఈ సందర్భంగా తూముచర్ల గ్రామస్థులకు పరిటాల సునీతమ్మ హామీ ఇవ్వడం జరిగింది.

# వరద బాధితులకు విరాళం

## ఐదు లక్షల రూపాయలు విరాళం అందజేసిన టమోటా మండి యజమానులు

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటికి చెక్ అందజేత

**అనంతపురం సెప్టెంబర్ 20 క్విక్ టుడే న్యూస్**



విజయవాడ వరద బాధితుల కోసం... విరాళాలు ఇచ్చేవారు మరికొంతమంది ముందుకు వస్తున్నారు. తాజాగా అనంతపురం కు చెందిన ఏఎన్ఆర్ టమోటా మండి గురు, సెవెన్ హిల్స్ టమోటా మండి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకుడు మణికంఠ బాబు ఐదు లక్షల రూపాయలు ప్రకటించారు. వీరంతా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను కలిసి చెక్ అందజేశారు. టమోటా మండి యజమానులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా టమోటా మండి ఓనర్లు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కష్టాలు చూసి తాము ఈ సాయం చేసినట్లు తెలిపారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరానికి చెందిన వ్యాపారులు ఇతర వర్గాల వారు వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని దగ్గుపాటి పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం తరపున బాధితులకు సాయం ప్రకటించామని.. దాతలు మరింత మంది ముందుకు వస్తే ఇంకా సాయం అంది అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.







# ప్రజా సంక్షేమం ఎన్డీఏతోనే సాధ్యం

**అనంతపురం సెప్టెంబర్ 20 క్విక్ టుడే న్యూస్**

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులను పురస్కరించుకొని "మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, ఇండియా కూటమి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వంతో వచ్చిన మంచి కార్యక్రమాలు, అభివృద్ధి చర్యలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ మునిసిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా మీటింగ్ ఏర్పాటు చేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న నూతన పథకాలు, ఆర్థిక అభివృద్ధి, శ్రామికుల సంక్షేమం తదితర అంశాలపై దృష్టి సారించడానికి ,ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను తెలియజేయడం, మంచి ప్రభుత్వం అందించిన ఫలితాలను ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమం సంబంధించి కరపత్రాలను పోస్టర్ల విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యాలయం ఇంచార్జ్ హరీష్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి డి. చెర్లోపల్లి నారాయణస్వామి, అంబటి సతీష్, తెలుగుదేశం నాయకులు కమతం కాటమయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, ఫణి కుమార్,స్సీ సేల్ జిల్లా ఉపాధ్యక్షులు కేసుగాళ్ళ శీన,మాధవ రెడ్డి, జనసేన నాయకులు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.